


2015 జనవరి 11

## దివ్య భుద్ధి దాతతో ఉమంగ,ఉత్సాహాలతో నిండిన ఆత్మ యొక్క ఆత్మిక సంభాషణ

### స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

### నేను ఎవరు?

ప్రతి రోజ జ్ఞానం యొక్క కొత్త, కొత్త పాయింట్స్ చింతన చేస్తాను. నేను ఆత్మాభిమానిగా అయ్యి మీ యొక్క జ్ఞాపకంలో ఉంటాను. దీని ద్వారా నాలో ఉమంగ, ఉత్సాహాలు నిండుతున్నాయి. నేను అమృత వేళ లేచి చాలా ఆసక్తిగా బాబా నుండి కొత్త, కొత్త విషయాలు సంగ్రహించదానికి తయారుగా ఉన్నాను.

### నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

అమృత వేళ నాకు ఎలా అనిపిస్తుందంటే, 'నేను ఆత్మిక పిక్నిక్ జరుపోకోడానికి వెళుతున్నాను'. దీని ద్వారా నాలో ఎంతో ఉమంగ, ఉత్సాహాలు నిండుతున్నాయి మరియు అలసట మాయమవుతుంది. అప్పుడప్పుడు పరంధామానికి  వెళతాను, తరువాత స్వర్గానికి మరియు కొన్నిసార్లు మధువనంలో మీతో మిళనం జరుపుకుంటాను.

అత్మలతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

బాప్ దాదా నీకు దివ్య బుద్ధి యొక్క గిఫ్ట్ ఇచ్చి శ్రేష్టంగా చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఈ గిఫ్ట్ లభిస్తుంది,కానీ అందురూ ఒకేలా దీనిని ఉపయోగించరు.దివ్య బుద్ధి అనేది చాలా శక్తీ శాలి మరియు సహజంగా దొరుకుతుంది. దివ్య బుద్ధి విమానం ద్వారా నీవు మూడు (స్థూల ,సూక్ష్మ మరియు మూల వతనం)లోకాలలో విహరించవచ్చు. స్మృతి యొక్క స్విచ్ ఆన్ చేసుకోవడం ద్వారా నీవు ఎక్కడకు వెళ్ళాలంటే అక్కడకు వెళ్ళవచ్చు. ఈ స్విచ్ ద్వారా ఏ ప్రపంచం యొక్క అనుభూతి అయిన, ఎంత సమయం కావాలంటే అంత సమయం చేసుకోవచ్చు. ఈ గిఫ్ట్ ని అమృత వేళ మంచి రీతిగా ఉపయోగించుకోవచ్చు.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

నీవు ఒక విశేష పాత్రధారి ఆత్మవు, నీ యొక్క శ్రేష్ఠ ఖజానా కల్పం మొత్తం నడుస్తుంది. నీవు బ్రాహ్మణ జన్మ తీసుకుంటూనే సంపూర్ణ పవిత్రతను ధారణ చేసావు మరియు అందరి కళ్యాణం చేసావు, అందు వలన నీవు ఈ శ్రేష్ట భాగ్యానికి అధికారివి.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపములో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. ఈ రోజు నేను మానసికంగా కాని, భౌతికంగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించుకుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా

ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? ఈ రోజు నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.